జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 29 నవంబర్ 2025
www.prajajyothinews.com

# కూకట్ పల్లి మెట్రోకు రూ.10 కోట్లు మంజూరు

**- కిషన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఇంచార్జ్ మాధవరం కాంతారావు**



**కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**హైటెక్ సిటి రైల్వే స్టేషన్‌ను అత్యాధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఇందుకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయని



## గొప్ప సంఘ సంస్కర్త

# మహాత్మ జ్యోతిరావు పూలే

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- రాజేంద్రనగర్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు
- పాల్గొని జ్యోతిరావు పూలే

**రాజేంద్రనగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూభారత రాజ్యాంగం 1952లో వచ్చిందని, అంతకుము

4లో..

# మున్సిపాలిటీల విలీనంతో రంగారెడ్డి జిల్లా ఉనికికే ప్రమాదం

**బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి--**



# హైదరాబాద్‌లో అతిపెద్ద ఎక్స్‌క్లూజివ్ స్టోర్ ప్రారంభం

5లో..




## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



8లో..

## హైదరాబాద్ నగర 150 కార్పొరేటర్లకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ శుభవార్త



- ఒక్కొక్క డివిజన్ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది

# కందుకూరులో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**- జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన**
**- రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య**
**- బీసీ సంక్షేమ సంఘం కందుకూరు మండల అధ్యక్షుడు బండ ఆంజనేయులు**




**మహేశ్వరం, నవంబర్ 28,(ప్రజా జ్యోతి)**కందుకూరులో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం కందుకూరు మండల అధ్యక్షులు బండ ఆంజనేయులు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యో తి అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలలతోపాటు మహిళా ఉద్ధరణకు కృషి చేశాడు. తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్యశోధక సమాజం స్థాపించాడని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన సంఘంలో అన్ని కులాలు, మతాలు ప్రజలు కూడా చేరవచ్చని తెలిపారు. అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అయ్యారని ప్రతి ఒక్కరూ పూలే ఆశ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి మొండి చేయి చూపిందని,పూలే ఆశయాలను అన్ని ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీలకు కొన్ని మండలాలలో ఒక్క బీసీ సర్పంచ్ అభ్యర్థి కూడా కేటాయించలేదని వార్డు మెంబర్లకు కూడా అన్యాయం జరిగిందన్నారు. ఇలా ఎన్ని రోజులు బీసీలపై వివక్షక అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు ఇంద్రకంటి రవీందర్ గౌడ్, కోశాధికారి అక్కెనపల్లి శ్రీనివాస్, కార్యదర్శి తోకల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొరివి సురేందర్ ముదిరాజ్,వరుణ్, శ్రీశైలం యాదవ్, మోటి రమేష్, పాముల కృష్ణ, కందాడి నరసింహ, సరికొండ శ్రీశైలం,ఎగిరి నరసింహ, గిరి కత్తుల దేవేందర్ గౌడ్, దూస వెంకటేష్, సరికొండ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల విలీనంతో రంగారెడ్డి జిల్లా ఉనికికే ప్రమాదం

**బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని మున్సిపాలిటీలను విలీనం చేయడం రంగారెడ్డి జిల్లా ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలోని రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు.హైదరాబాద్ జిల్లా ఏర్పడిన తర్వాత రూరల్ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని 1978లో నాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి రంగారెడ్డి జిల్లాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నాడు వికారాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోనే ఉన్నాయన్నారు.2007 సంవత్సరం కాంగ్రెస్ పార్టీ హయాంలో 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,పది సంవత్సరాల తరువాత తిరిగి వాటిని జిహెచ్ఎంసిలో కలిపి గ్రేటర్ హైదరాబాద్ గా నామకరణం చేయడం జరిగింది అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిపాలన సౌలభ్యం కోసం వికారాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలుగా విభజించడం జరిగిందన్నారు.నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 27 మున్సిపాలిటీ కార్పొరేషన్లను జిహెచ్ఎంసి లో కలిపేందుకు నిర్ణయం తీసుకుందన్నారు.21 నాడు మెమో తయారుచేసుకొని 25 నాడు క్యాబినెట్లో పెట్టి తీర్మానం చేయడం జరిగిందన్నారు.కేవలం సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారనాన్నరు.మంత్రులు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు ఆల్ పార్టీ మీటింగులు ఏమీ లేకుండా ఏకపక్షంగా వ్యవహరించారన్నారు .జిహెచ్ఎంసి రెవిన్యూ ఎనిమిది వేల కోట్లు ఉండగా కేవలం రంగారెడ్డి జిల్లా నుండి 7,560 కోట్లు రెవెన్యూ వస్తుందన్నారు.జిహెచ్ఎంసి లో ఉన్న భూములను అమ్ముకునేందుకు రంగారెడ్డి జిల్లాను ఉనికి లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. ఫీచర్ సిటీ పేరుతో రూరల్ ప్రాంతంలో ఉన్న 56 గ్రామాలను ఫీచర్ సిటీ చేయాలన్న కుట్రలకు పాల్పడుతున్నారు.త్వరలో రంగారెడ్డి జిల్లాలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి,కళ్లెం ప్రభాకర్ రెడ్డి,కొప్పు జంగయ్య,జక్కా రామ్ రెడ్డి,కాకమాను చెన్నయ్య,కళ్యాణ్ నాయక్,బిందు రంగారెడ్డి,పాశం దామోదర్,గౌతమ్ రెడ్డి,సంపత్ రెడ్డి,దశరథ,రఘు,సామా శ్రీనివాసరెడ్డి, తుమ్మలపల్లి వెంకటరెడ్డి,మాడుగుల వెంకటేష్ గౌడ్,జోర్కారాము తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కోటేశ్వర్ గౌడ్ నామినేషన్ దాఖలు

**రాజేంద్రనగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తన నామినేషన్ పత్రాలను శుక్రవారం పాలమాకుల గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన నామినేషన్ సెంటర్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలు అందాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చారన్నారు.ముఖ్యంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగిందన్నారు. తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామ



అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని తాను గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం ఖాయమన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా గ్రామంలోనే ఉంటూ ప్రతి ఒక్కరికి సేవ చేయడం నాకర్ధవ్యంగా భావిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ విభాగములో కనీస వేతనం 26,000 ఇవ్వాలి:

**- ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్**



**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్లో పనిచేస్తున్నటువంటి ఫెసిలిటీ మేనేజ్మెంట్ సర్వీసెస్ అవుట్ సోర్సింగ్ విభాగంలో పనిచేయుచున్న శానిటరీ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికుల టెండర్ కాలపరిమితి ముగియడంతో కొందరు టెండర్లలకు పిలవాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ కొండాపూర్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరిడెంట్ కి వినతిపత్రం ఇచ్చి అమలు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ శేరిలింగంపల్లి నాయకులు శ్రావణ్ కుమార్ యాదవ్ కొండలు నారాయణ పద్మ రాజు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**- చేవెళ్ల బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**
**- బిజెపి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు**



**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):**అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎనలేని కృషి చేశారని బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యం లో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పాండురం గారెడ్డి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి మాట్లాడుతూ...అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా ఫూలే అని అన్నారు. అణగారిన వర్గాల కోసం మహిళా విద్యా కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అన్నారు. సమానత్వ భావనకు ఆయన చేసిన కృషి దేశానికి దిశ నిర్దేశం చేసిందన్నారు. ఆయన ఆశయాలను పాటిస్తూ ప్రజలకు సేవ చేయడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, శర్వలింగం, కుమార్ గౌడ్ మిట్ట రంగ రెడ్డి, కృష్ణ రెడ్డి, పత్తి సత్యనారాయణ, చీర శ్రీనివాస్, అశోక్, గుడుపల్లి మధుసుధన్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, గణేష్, మిట్టు, మహేందర్, రుషికేశ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జయసింహ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మహేందర్ గౌడ్, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, పెద్దోళ్ల కృష్ణ, మధుకర్ రెడ్డి, పాగా వెంకటేష్ అల్లాడ అభిషేకర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు**





**రాజేంద్రనగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగరెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ లోని బాబుల్ రెడ్డి నగర్ లోని ఎస్సి,ఎస్టీ,బిసి చైతన్య వేదిక, సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే 135 వ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు వారి సిద్ధాంతాలకు, వారి లక్ష్యాలకు అనుగుణంగా రాజకీయ నాయకులు, యువత విద్యార్థులు, ప్రతి ఒకరు పాటు పడాలని తెలియజేశారు. యువత ఆయన నేర్పిన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ స్టేట్ ప్రెసిడెంట్ హరినాథ్, వైస్ ప్రెసిడెంట్ నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ విష్ణు, జాయింట్ సెక్రటరీస్ అశోక్, ప్రశాంత్ కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం నుండి శాశ్వత విముక్తి కల్పించడానికి కృషి చేస్తా

**- ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బిబోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



**మహేశ్వరం, నవంబర్ 28,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోచమ్మ కుంట లోకి స్థానిక కాలనీల (4,5,26) డివిజన్ల నుండి విడుదల అవుతున్న డ్రైనేజ్ వ్యర్థ వల్ల పోచమ్మ కుంట కాలుష్యం జరుగుతున్న విషయాన్ని గుర్తించి దాని వల్ల చుట్టూ పక్కల కాలనీ ప్రజల ఇబ్బందులను గమనించి, పోచమ్మ కుంట సమస్యను మహే శ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెనగారి లక్ష్మారెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పోచమ్మ కుంట నుండి వస్తున్న కాలుష్యం నుండి శాశ్వత విముక్తి కల్పించ్డానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో రామిడి హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ రవి కుమార్,వైస్ ప్రెసిడెంట్ పాండు నాయక్,అంజన్ రావ్, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్









**బోయిన్‌పల్లి, నవంబర్ 28. (ప్రజాజ్యోతి)** దేశంలోనే అతి పెద్ద కూరగాయల మార్కెట్ యార్డ్‌గా పేరుగాంచిన బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్‌లో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు సమగ్ర విచారణ చేపట్టి, వచ్చే మంగళవారం నాటికి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రకటించారు. ఇటీవలి కాలంలో మార్కెట్ యార్డ్‌లో జరుగుతున్న అవకతవకలు,లైసెన్సులు అద్దెకు తీసుకుని అనధికారికంగా మూడు%-%నాలుగు కంటలు ఏర్పాటు చేసి వ్యాపారం జరపడం,కొంతమంది వ్యక్తుల కనుసైగలో ఇష్టారాజ్యంగా వ్యాపారం సాగడం, లైసెన్స్ వివాదంతో ఓ వ్యాపారి ఆత్మహత్య యత్నం చేసిన ఘటనవంటి అంశాలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మార్కెట్ యార్డ్‌ను పూర్తిగా క్లియర్‌గా పరిశీలిం చారు. మార్కెట్‌లో రైతులు, వ్యాపారులు, హమాలీలను ప్రత్యక్షంగా కలసి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. సంవత్సరాల తరబడి పరిష్కారం కాని సమస్య లపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కమిషన్ ఏజెంట్లు, వ్యాపారస్తులు, ఫిర్యాదు దారులతోపాటు మార్కెట్ యార్డ్ అధికారి వెంకన్న, ఛైర్మన్ ఆనంద్ బాబుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ం ఉపయోగం లేని టాయిలెట్లను తొలగించి కొత్తగా నిర్మించ డం,పూర్తిగా పాడైపోయిన రహదారులను అభివృద్ధి చేయడ ం,మార్కెట్‌ను ప్రతి రోజు శుభ్రత కార్యక్రమం చేపట్టడం,ఓపెన్ డ్రైనేజీని శుభ్రపరచి దోమల సమస్యను తగ్గించడంవంటి అంశాలను రైతులు,హమాలీలు, ఏజెంట్లు జిల్లా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వ్యాపారులు లైసెన్సుల వ్యవహార ంలో ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వివరించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడు తూ,రాష్ట్రంలోనే అతి పెద్ద బోయిన్‌పల్లి మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. మౌలిక వసతులను మెరుగుపరుస్తాం. అవసరమైతే సమస్యలను రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్తాం. అందరి సూచనలు తీసుకుని వచ్చే మంగళవారం నాటికి సమస్యలను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. ఇటీవలి ఆత్మహత్య యత్నం చేసిన వ్యాపారి మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి, ఈ ఘటనలో ఛైర్మన్ ఆనంద్ బాబుకు ప్రమే యం లేదు, ఇతరుల వేధింపుల వల్లే ఈ పరిస్థితి వచ్చింది అని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యా యం చేయాలని ఆయన భార్య కోరినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ పాలకమండలి సభ్య

# గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- రాజేంద్రనగర్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు**

**- పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, నవంబర్ 28 (ప్రజా జ్యోతి)** గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూభారత రాజ్యాంగం 1952లో వచ్చిందని, అంతకుముందే నాగరికత లేని రోజుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితమంతా బడుగు బలహీనవర్గాల ప్రజలకు అంకితం చేశారన్నారు. ఆ రోజుల్లో అణగారిన వర్గాల ప్రజలకు విద్య నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు ఆనాడు స్త్రీలకు స్వేచ్ఛ ఉండేది కాదని, తరతరాలుగా అణచివేతకు గురయ్యారన్నారు. చదువు ద్వారానే అభివృద్ధి చెందాలనే మహోన్నత ఆశయంతో స్త్రీలు కూడా చదువుకుంటేనే పురుషులతో సమానంగా ఎదగగలరని ఆ రోజుల్లో తన సతీమణి సావిత్రిబాయి ద్వారా బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటుచేసిన ఘనత పూలేదన్నారు. ఆ రోజుల్లో మహిళలు యుక్త వయసులో భర్త చనిపోతే వారు గుండు చేసుకుని జీవితకాలమంతా వంటింట్లోనే మగ్గిపోవలసిన పనిలేదని వితంతు వివాహాలను ప్రోత్సహించి వారిలో కొత్త ఆశలు చిగురించేలా చేశారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల కన్నా ముందే సంఘ సంస్కరణలకు ఆద్యులు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జ్యోతిరావు పూలే అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కేశవ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** పరిశుభ్రమైన వాతావరణంతో మాత్రమే ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగా ధర్ అన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యాధులను అధిగమి ంచేందుకు శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది,స్థానిక నేతలు,కార్యకర్తలు తో కలిసి కేశవ నగర్ లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవ నగర్ స్మశాన వాటికలో డంప్ చేసిన చెత్తను తొలగించడం,రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి కుప్పలను జేసీబీ లతో లెవలింగ్ చేయించడం,చెత్తాచెదారాన్ని శానిటేషన్ వర్కర్లతో శుభ్రం చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.స్థానికులు అభ్యర్థించిన కొన్ని చిన్నపా టి సమస్యలను కూడా పరిష్కరించేలా సంబంధిత అధికారులకు కార్పొరేటర్ ఆదేశాలు జారీ చేశారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా అపరిశుభ్రమైన వాతావరణం వల్లే జరుగుతుంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.మన ఇళ్లు, మన వీధులు శుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది అని సూచించారు.రోడ్లు,నాలాలు, చెత్త నిల్వ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా శానిటేషన్ విభాగం క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.అదే విధంగా,ప్లాస్టిక్ వినియోగ న్ని తగ్గించాలని,చెత్తను వర్గీకరించి ఇవ్వాలని,ఇండ్ల ముందు వీధుల్లో చెత్త పారబోసే అలవాట్లను పూర్తిగా మానుకోవాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి వారంలో ఒకరోజు 'పరిసరాల శుభ్రత దినం'గా పాటించాలని కూడా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు తిరుపతి, ఈశ్వర్,నగేష్, హనుమంతు రాజు, శ్రీను,యాదయ్య, గోవింద్,వెంకటేష్, శ్యామ్, లక్ష్మణ్, నరసింహ,బాబు,కుమార్,విజయ్, యాదయ్య,దేవరాజ్,కరుణాకర్, గణేష్,జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది మల్లేష్,కేశవ నగర్ వాసులు,సీనియర్ నాయకులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగర 150 కార్పొరేటర్లకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ శుభవార్త

**- ఒక్కొక్క డివిజన్ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది**

**- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి**



**కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :** హైదరా బాద్ నగరంలో ఉన్న 150 మంది కార్పొ రేటర్లకు తెలం గాణ ప్రభుత్వం శుభవార్త తెలిపిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని ఒక్కొక్క డివిజన్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు దాదాపు మూడు కోట్లను ప్రకటించిందని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని కార్పొరేటర్లు ఈ నిధులను అస్తవ్యస్తంగా ఉన్న వారి డివిజన్ పరిధిలో రోడ్ల అభివృద్ధికి ఉపయోగించవలసిందిగా మనవి చేస్తున్ననని తెలిపారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో గల వీధిలైట్ల దగ్గర నుంచి, రోడ్ల మరమ్మతులు వరకు పట్టించుకోని కార్పొరేటర్లు పాలనను గాలికి వదిలేశారని అన్నారు. అభివృద్ధి చేయకుండా,ప్రభుత్వం కేటాయించిన 2 కోట్ల నిధులను ఇష్టానుసారంగా దుర్వినియోగం చేస్తే ప్రజా కోర్టులో ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇప్పటికే బంగారు తెలంగాణ పేరుతో దోపిడికి గురి అయ్యావని, మీరు చేసిన అభివృద్ధికి, నిధుల వాడకానికి శ్వేతపత్రం విడుదల చేయాలి అని అన్నారు.

# పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- సమతా సైనిక్ దళ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు**

**- చేవెళ్లలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు**





**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమత సైనిక్ దళ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ మున్సిపల్ కేంద్రంలోని పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పూలే దేశంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా కొట్లాడి బడుగు బలహిన వర్గాల హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళాభివృద్ధి కొరకు అనేక పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశారు. బలహీన వర్గాల విద్యాభివృద్ధికి పూలే కృషి ఎనలేనిది అన్నారు. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు పొందడానికి సత్య శోధక్ సమాజ్ ఏర్పాటు చేశారని తెలిపారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తి అని అన్నారు. దేశంలో మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే దంపతులు మార్గదర్శకులు అన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూణేలో ప్రారంభించి మహిళల విద్యను ప్రోత్సహించారన్నారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మల్లేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కావలి గణేష్, కావలి లక్ష్మీనారాయణ కోనాపురం భాస్కర్, మహమ్మద్ షరీఫ్, సున్నపు నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగన్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు బేగరి శ్రీనివాస్, తలారి శ్రీనివాస్, ఎర్రవల్లి రామకృష్ణ, బేగరీ డానియల్, పామేన మల్లేష్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా జరుగుతున్న హైటెక్ సిటీ అభివృద్ధి పనులు



**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్,కాచిగూడ,నాంపల్లి టెర్మినల్స్ అత్యాధునిక సౌకర్యాలతో అభివృధి తో పాటు చర్లపల్లి టెర్మినల్ పనులు వేగంగా జరుగుతుండటం మోదీ దార్శికతనకు నిదర్శనం.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.రాష్ట్ర వ్యాప్తంగా 45 రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం,నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. అత్యాధునిక సౌకర్యాలతో,హైటెక్ సిటీ,హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి,వీటితో పాటు లింగంపల్లి రైల్వే స్టేషన్ ను కూడా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులలో భాగంగా మన తెలంగాణ, మన హైదరాబాద్ లోని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి కొరకు సికింద్రాబాద్ టెర్మినల్ కు 700 కోట్ల రూపాయలతో అభివృధి పనులు సాగుతున్నాయని, 300 కోట్లతో నాంపల్లి టెర్మినల్ అభివృధి పనులు సాగుతున్నాయని, కాచిగూడ టెర్మినల్ అభివృధి పనులు త్వరలో ఆరంభమవుతాయని,చర్లపల్లి టెర్మినల్ పనులు కూడా శరవేగంగా జరుగుతుండటం మోదీ దార్శికతనకు నిదర్శనమని తెలియజేశారు,కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో 45 రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేసి ఏకకాలంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం,నరేంద్ర మోదీ కృషి చేస్తున్నార్నారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అత్యాధునిక సౌకర్యాలతో,హైటెక్ సిటీ, హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతుండటం చాలా సంతోషకరమైన విషయమని,అలాగే వీటితో పాటు లింగంపల్లి రైల్వే స్టేషన్ ను కూడా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కూకట్ పల్లి బీజేపీ నాయకులు కాంతారావు,జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,కోశాధికారి కృష్ణంరాజు,లింగంపల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్,చందా నగర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సింధు రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రావు, మల్లేష్,ఇతర నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో అతిపెద్ద ఎక్స్‌క్లూజివ్ స్టోర్ ప్రారంభం

## - టెక్నోస్పోర్ట్ ఒక ప్రధాన రిటైల్ మైలురాయిగా నిలిచింది







**శేరిలింగంపల్లి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి)**: టెక్నోస్పోర్ట్ ఇండియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాక్టివ్‌వేర్ బ్రాండ్, హైదరాబాద్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో తన అతిపెద్ద ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్ ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది.మొదటి అంతస్తులో 4,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ కొత్త ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ రిటైల్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది మరియు దక్షిణ భారతదేశం అంతటా దాని పెరుగుతున్న ఉనికిని బలోపేతం చేస్తుంది.ఈ ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రముఖ తెలుగు నటుడు తేజ సజ్జా ప్రారంభించారు,ఆయన టెక్నోస్పోర్ట్ సీఈఓ,పుస్పెన్ మైటీ ఈ ఆవిష్కంణకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వినియోగదారులు,ఫిట్‌నెస్ ఔత్సాహికుల నుండి బలమైన భాగస్వామ్యం లభించింది, సూర్యరశ్మి రక్షణ మరియు పనితీరు దుస్తులుపై దృష్టి సారించిన బ్రాండ్ ఇటీవల నగరంలో అధిక-ప్రభావ క్రియాశీలత ద్వారా ఇది మరింత పెరిగింది, ఇది ప్రారంభానికి ముందు రోజుల్లో అంచనాలను పెంచడంలో సహాయపడింది.ఈ ఇవి వినియోగదారులకు అధిక-తీవ్రత వ్యాయామాలు,రోజువారీ చురుకైన జీవనం రెండింటికీ రూపొందించిన దుస్తులను అందిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో టెక్నోస్పోర్ట్ సీఈవో పుస్పెన్ మైటీ మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో ఫిట్‌నెస్ పట్ల స్పృహ ఉన్న వినియోగదారులతో బ్రాండ్ సంబంధాన్ని మరింతగా పెంచుకోవడంలో ఈ ఆవిష్కరణ ఒక ముఖ్యమైన అడుగు.హైదరాబాద్ భారతదేశంలో అత్యంత డైనమిక్, యువత-ఆధారిత మార్కెట్లలో ఒకటిగా అవతరించింది, ఇది టెక్నోస్పోర్ట్ యొక్క అతిపెద్ద స్టోర్‌కు అనువైన ప్రదేశంగా మారింది. బ్రాండ్ యొక్క ఆఫ్‌లైన్ ఛానెల్ బలంగా అభివృద్ధి చెందుతోంది, మా ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ అవుట్‌లెట్ ఫార్మాట్ 100% సంవత్సరానికి వృద్ధి పథాన్ని కొనసాగిస్తూ మరియు స్థిరంగా బలమైన స్టోర్-స్థాయి పనితీరును అందిస్తోంది. హైదరాబాద్ యొక్క అధిక జనసమూహం,చురుకైన జీవనశైలి సంస్కృతితో, కొత్త ఫ్లాగ్‌షిప్ త్వరగా బ్రాండ్ యొక్క అత్యుత్తమ పనితీరు గల స్టోర్‌లలో ఒకటిగా మారుతుందని మేము విశ్వసిస్తున్నాము.టెక్నాలజీ,డిజైన్ ద్వారా స్టోర్‌లో అనుభవాన్ని పెంచడంపై టెక్నోస్పోర్ట్ దృష్టిని కూడా స్టోర్ ప్రతిబింబిస్తుంది.ఈ స్టోర్‌లో బ్రాండ్ భారతదేశంలో మొట్టమొదటి హోలోఫ్లెక్స్ పారదర్శక ఎల్ ఈ డి స్క్రీన్‌ను ప్రవేశపెట్టింది,ఇది అధిక-ప్రభావిత, హైపర్-ఇమ్మర్సివ్ డిస్‌ప్లేల ద్వారా డైనమిక్ విజువల్ మర్చండైజింగ్‌ను జీవితానికి తీసుకువచ్చే అధునాతన డిజిటల్ ముఖభాగం.ఈ ఆవిష్కరణ, అధిక బిల్లింగ్ ఫ్రీక్వెన్సీకి మద్దతుఇవ్వడానికి రూపొందించబడిన అప్‌గ్రేడ్ చేసిన పిఓఎస్ సిస్టమ్‌తో కలిపి, వేగవంతమైన,మరింత సజావుగా షాపింగ్ చేసేవారికి ప్రయాణాన్ని నిర్ధారిస్తుంది. స్టోర్ లేఅవుట్,విజువల్ స్టోరీ టెల్లింగ్ మెరుగైన డిజిటల్ టచ్‌పాంఇంట్‌లు నావిగేషన్,ఉత్పత్తి ఆవిష్కరణను మరింత మెరుగుపరుస్తాయి, ప్రీమియం,సహజమైన రిటైల్ అనుభవాన్ని సృష్టిస్తాయి.టెక్నోస్పోర్ట్ భారతదేశం అంతటా దూకుడు విస్తరణతో దాని రిటైల్ ఊపును పెంచుకుంటూనే ఉంది.దక్షిణాదిలో,బ్రాండ్ హైదరాబాద్,బెంగళూరు,చెన్నైలలో వేగంగా స్కేల్ అవుతోంది,రాబోయే త్రైమాసికంలో బహుళ లాంచ్‌లను ప్లాన్ చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అంతటా బ్రాండ్ తన పాదముద్రను బలోపేతం చేస్తోంది,వైజాగ్,రాజమండ్రి, కాకినాడ మరియు అనంతపురంలో రాబోయే స్టోర్‌లను ప్లాన్ చేస్తోంది.మధ్య భారతదేశంలో, బిలాస్‌పూర్, దుర్గ్, భోపాల్,జబల్‌పూర్‌లలో స్టోర్‌లు జరుగుతున్నాయి,ఇది కంపెనీ క్లస్టర్ ఆధారిత విస్తరణ వ్యూహాన్ని ప్రతిబింబిస్తుంది. దేశవ్యాప్తంగా మెట్రోలు,అభివృద్ధి చెందుతున్న నగరాలు,ఫిట్‌నెస్-ఫార్వర్డ్ కమ్యూనిటీలలోని వినియోగదారులకు అధిక-నాణ్యత,పనితీరు ఆధారిత యాక్టివ్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకురావాలనే టెక్నోస్పోర్ట్ యొక్క లక్ష్యంతో ఈ విస్తరణ సమలేఖనం చేయబడింది.

# కూకట్ పల్లి మెట్రోకు రూ.10 కోట్లు మంజూరు

## - కిషన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఇంచార్జ్ మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి) :**హైటెక్ సిటి రైల్వే స్టేషన్‌ను అత్యాధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఇందుకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అమృత్ భారత్ పథకం కింద రూ.26 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఇక కూకట్ పల్లి ప్రజలకు సురిక్షితమైన, సులభతరమైన ప్రయాణ సౌకర్యాలు అందించేందుకు కూకట్ పల్లి మెట్రో రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు అభ్యర్థన మేరకు రూ.10 కోట్లను కేటాయించినందుకు కిషన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి)**

132 - జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్ట్ సంఘాల నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయిస్తానన్నారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దొమ్మర పోచంపల్లి పరిధిలో ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో సైతం ఈ విషయం పై చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. సూరారం లో నిర్మించ తలపెట్టిన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత తనదేనని, ఇప్పటికే కొంత శాతం నిర్మాణం జరిగిందని, మరో 10 లక్షలతో వచ్చే నెల మొదటి వారంలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. భవన నిర్మాణానికి అవసరమైతే మరో 20 లక్షలు తాను సొంతంగా ఇచ్చి పూర్తి చేస్తానని, అట్టి భవనానికి తన తండ్రి పేరు అయిన కూన మాణిక్యం పాండు జర్నలిస్ట్ భవన్ గా ఇక్కడి జర్నలిస్టులకు అందిస్తానని వివరించారు. స్థానికంగా ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సైతం మాట్లాడి జర్నలిస్టులకు వైద్య సహాయం అందే దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,టి డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్ ,టి ఎస్ యూ డబ్ల్యు జె నాయకులు గుంటూరు శేఖర్, కసుకుర్తి వెంకట్, టి యు డబ్ల్యు జె నాయకులు రంగు వెంకటేష్ గౌడ్, కొలిపాక వెంకట్, ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, శివాజీ, కుంట అనిల్ కుమార్,ఫెడరేషన్ నాయకులు దామెర జగదీశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ తోరణాలు

## దీక్షా దివస్ నిర్వహణకు సిద్ధమైన పార్టీ సభ్యులు



**బోయిన్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం 8.30 గంటల ఓకు దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా హస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంతం మొత్తం తోరణాలతో అలంకరించబడింది.కేసీఆర్ బాటలో నడుస్తూ బంగారు తెలంగాణ కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలి అన్న ముద్దం నరసింహ యాదవ్ పిలుపు మేరకు, కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది.ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఈ దీక్షా దివస్ కార్యక్రమం జరుగనుంది.119 డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు ం అందరూ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయానికి హాజరుకావలసిందిగా కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు.

## "దీక్షా దివాస్" కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి)** దీక్షా దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రేపు ఉదయం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా సభా వేదికతో పాటు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడారని తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ అన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసేలా ఈ దీక్ష దివాస్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రతీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్రికేషన్ కార్మికులకి రావలసిన వేతనం ఇప్పించిన...-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**కుత్బుల్లాపూర్** నియోజకవర్గంలోని కొంపల్లి లో "ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో ఓనర్ కిషోర్ దగ్గర రాహుల్, మంతోష్ ,అనే కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ కిషోర్ దగ్గర పని చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల జూన్ నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఫ్యాబ్రికేషన్ వర్క్ కాంటాక్ట్ కిషోర్, వేతనం ఇవ్వడం లేదని కార్మికులు ఇద్దరు ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది.. మొత్తం జూన్ నెల వేతనం కార్మికులుకు ఇద్దరికీ కలిపి రావాల్సిన వేతనం 50000/– "యాబై వేల" రూపాయలు" ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ కాంటాక్ట్ ఓనర్ కిషోర్ నీ ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికులు రాహుల్, మంతోష్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ కాంట్రాక్టర్ కిషోర్ దగ్గరికి వెళ్లి పలుమార్లు చర్చించి రాహుల్, మంతోష్, మొత్తం రావాల్సిన వేతనం, 50000/– వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...ఫ్యాబ్రికేషన్ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న మహా ధర్నా.



### - శేరిలింగంపల్లి లో జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్ లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ పిజేఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసెంబర్ 3 న జరిగే మహా ధర్నా పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, ఉపాధ్యక్షులు మాధవ్ రెడ్డి,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్, కార్యదర్శి షకీల్, ఈసీ సభ్యులు ప్రణయ్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొండా విజయ్ కుమార్, కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి వరుణ్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగు పడలేదని,ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపోయాయన్నారు.ఉద్యమ కాలంలోనూ ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని,ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నూతన పాలసీని రూపొందించి అక్రిడేషన్లు జారీ చేయడం, ఆరోగ్య భద్రత కల్పించడం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం,అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు.మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం,ఆ శాఖను నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగిస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో సమాచార శాఖ పూర్తిగా విఫలమైందని,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందాలు గత రెండేళ్ల కాలంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని అనేక దఫాలు కలిసి జర్నలిస్టుల సమస్యలపైన సంక్షేమంపైన విజ్ఞాపన పత్రాలు సమర్పించాయని గుర్తు చేశారు.కలిసిన ప్రతిసారీ మంత్రి స్పష్టమైన హామీలు ఇచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చకపోవడం విచారకరం అన్నారు. అంతేకాకుండా గడిచిన రెండేళ్ల కాలంలో సమాచార శాఖ కమిషనర్లకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వ వైఖరి పట్ల రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో సహా 33 జిల్లాల్లో జర్నలిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,దీనితో ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందని,మన న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి పోరుబాట పట్టాలని నవంబర్ 6, 2025న రంగారెడ్డి జిల్లా ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకుందని,అందులో భాగంగా హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద డిసెంబర్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించాలని టియుడబ్ల్యూజే నిర్ణయించిందన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని ఇన్నాళ్లు ఓపిక పట్టామని,ప్రభుత్వం పాతది అయిపోయిన కనీసం కొత్త అక్రీడేషన్ లు కూడా పొందలేక పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలోనే కాకా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పని వత్తిడి కారణంగా మన జర్నలిస్టులు కుటుంబ సభ్యులు పిట్టల్ల రాలుతున్నారని,హెల్త్ కార్డులు రాక ఖరీదైనా వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 న జరిగే ధర్నా కు శేరిలింగంపల్లి నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని పిలుపునిచ్చారు.అక్రెడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలని,ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాలని,సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలనే 5 ప్రధాన డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల 3 న జరిగే ధర్నాకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున వాహనాల్లో సమాచార కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్యామ్, మూర్తి,శ్రీనివాస్ గౌడ్, నాగేందర్ రెడ్డి,విజయ్, మల్లేష్, శంకర్,శ్రీనివాస్, నరేష్,ప్రభాకర్, శశి, ప్రవీణ్, మణికంఠ,టిల్లు, బస్వరాజ్, షారఫొద్దీన్, యాసీన్, సింహాద్రి,మహేందర్, ప్రవీణ్,ఫారుక్, ఫరీద్, జయరాం, మారం శ్రీనివాస్, లక్ష్మీకాంత్, శంకర్, లక్ష్మణ్, గోవర్ధన్ రెడ్డి, మణికంఠ, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రను జయప్రదం చేద్దాం

### - ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):** డిసెంబర్ 3 న అష్టలక్ష్మి కమాన్ అల్కాపురి నుండి శ్రీకాంతాచారి విగ్రహం వరకు జరిగే శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాలాల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వాలు ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని 6 గ్యారంటీ హామీల మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం ఆర్థిక భారం ఉన్నదని ఉద్దేశంతో ప్రభుత్వానికి కూడా సమయం ఇద్దామని రెండు సంవత్సరాలు వేచి చూశామని కానీ నేటి వరకు ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రాలేదని మండిపడ్డారు. గత మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి రోజున శ్రీకాంత్ చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్రను నిర్వహించాలని ఉద్యమకారుల ఫోరం నిర్ణయించిందని డిసెంబర్ మూడో తేదీన బుధవారం ఉదయం తొమ్మిది గంటల వరకు అష్టలక్ష్మి కమాన్ ఉప్పల్ రోడ్డు అల్కాపురి నుండి శ్రీకాంతాచారి విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని కావున తెలంగాణ ఉద్యమకారులంతా భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఐక్యతను చాటాలని కోరారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్లంపేట్ వాసులు కృష్ణ చారి రూ. 60000/-,129 డివిజన్ షాపూర్ నగర్ వాసులు హన్మంత్ రావు 52,500/-, డి. పోచంపల్లి వాసులు అబ్దుల్ ఖాదర్ గారికి రూ 31500/-, నిజాంపేట్ వాసులు పి,కీర్తి 20000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు సి ఎచ్ సంతోష్ కుమార్ 26000/-, ప్రగతినగర్ వాసులు సీత రత్నం 60000/- %జవీ=ఖీ%-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోలా సంజీవ్ రెడ్డి, పండరి రావు, గణేష్, బల్ రెడ్డి, మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి**
**- కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**



**చేవెళ్ల నవంబర్ 28(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి మహేశ్వరి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సుమలత భర్త సాయినాథ్ కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానిం చారు. సాయినాథ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు కటికే సతీష్, ఉరడి రాజు, ఖజా మొయినుద్దీన్ బుర్ల నిరంజన్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని మండిపడ్డారు. గ్రామాలలో ఇప్పటికీ కెసిఆర్ ప్రజల కోసం ప్రవేశౌఎట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో ఉన్నాయని ప్రజలంతా మరోసారి కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమయ్యాయని గ్రామాలలో ఓటు అడిగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రశ్నించాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేస్తామని సాయినాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, గోనే కరుణాకర్ రెడ్డి, ముడిమ్యాల మాజీ సర్పంచ్ షేరి స్వర్ణలత దర్శన్, గోనే మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లతో సైబరాబాద్ పోలీసుల సమీక్ష సమావేశం

**- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**



**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంక్ అధికారులతో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.బ్యాంకులు%-%పోలీసుల మధ్య సమాచార మార్పిడి,సైబర్ నేరాల కేసుల్లో త్వరితగతిన ఛేదించడమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. సైబర్ నేరాల వల్ల అమాయక ప్రజలు మోసపోవడం శోచనీయమన్నారు. నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు, ఆన్‌లైన్ స్కాములు,ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో స్కీముల వల్ల ప్రజలు కష్టపడి పొదుపు చేసుకున్న రూపాయి రూపాయి.. డబ్బులను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంప్రదాయ మోసాల కంటే సైబర్ మోసాలలోనే ప్రజలు ఎక్కువగా డబ్బు నష్టపోతున్నారన్నారు. కావున బాధితులు తమ డబ్బును తిరిగి పొందేందుకు బ్యాంకులు బలమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అకౌంట్ ఫ్రీజ్ స్థితి నిర్ధారణ, బ్యాంక్ అకౌంట్ డీఫ్రీజ్ అభ్యర్థనల్లో ఆలస్యం కారణంగా పోలీసుల దర్యాప్తులో అడ్డంకిగా మారుతోందన్నారు.బ్యాంకులు అకౌంట్ స్టేట్‌మెంట్లు, కేవైసీ వివరాలు పంపించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు బ్యాంకులు సకాలంలో స్పందించి పోలీసులకు సహకరించాలన్నారు. ఖాతా ఫ్రీజ్ అయిన తర్వాత ఎలాంటి డెబిట్ లావాదేవీలు జరగకుండా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు.అనుమానాస్పద లావాదేవీలను వెంటనే ఫ్లాగ్ చేయాలని,మ్యూల్ అకౌంట్లను గుర్తించడంలో బ్యాంకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కేవైసీ ప్రక్రియలు కఠినంగా ఉండాలని చెప్పారు. ఫ్రిజ్ అయిన అకౌంట్ స్టేట్‌మెంట్లు ఎక్సెల్ ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో పంపాలని ఆదేశించారు.ప్రతి బ్యాంకులో ప్రత్యేక సైబర్-క్రైమ్ రెస్పాన్స్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు.నోడల్ ఆఫీసర్లు,వారి బ్యాకప్ సిబ్బంది వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి ఉంచాలని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్రీజ్/డీఫ్రీజ్ అభ్యర్థనలు, స్టేట్‌మెంట్లు, కేవైసీ వివరాలు 3 రోజుల లోపు పరిష్కరించాలని ఆదేశించారు.బ్యాంకు సిబ్బంది కి సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయంగా ఉండేలా బ్యాంకింగ్ శాఖ ఉన్నతాధికారులు శిక్షణ ఇవ్వాలని సూచించారు.బ్యాంకులు%-%పోలీసుల సమన్వయంగా పనిచేస్తే సైబర్ దర్యాప్తులు వేగవంతమవుతాయని స్పష్టం చేశారు.ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తమ బ్యాంకు ఖాతాలనుసరిచూసుకోవాలన్నారు.ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులను, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో మెడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, మాదాపూర్ డీసీపీ రితిరాజ్,రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, మాదాపూర్ ఎస్ఓటి డీసీపీ శోభన్ కుమార్, ఏడీసీపీలు,ఏసీపీలు, వివిధ బ్యాంకు అధికారులు, ఇన్ స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మోకిలా సర్పంచ్ అభ్యర్థిగా చిట్టెంపల్లి శేఖర్

**- అభ్యర్థిగా తీర్మానం చేసిన మోకిల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు**



**చేవెళ్ల నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**చేవెళ్ల నియోజకవర్గం మోకిల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎన్నికపై గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. మోకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ర సత్యం నేతృత్వంలో చిట్టెంపల్లి శేఖర్‌ను పార్టీ తరఫున ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు హాజరయ్యారు. శేఖర్ ప్రజాసేవా అనుభవం, నాయకత్వ సామర్థ్యం మరియు గ్రామ అభివృద్ధిపై చూపిన ఆసక్తి అన్ని వర్గాల నుంచి ప్రశంసలను అందుకుంది.పార్టీ వక్తలు, కార్యకర్తలు కులమతాలకు మించిన ఐక్యతను నిలుపుకుని, గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందాలని, శేఖర్ నేతృత్వంలో పౌర సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో శేఖర్ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు పాఠశాలలు, రోడ్లు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, యువతకు అవకాశాలు, మహిళల సంక్షేమం వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. కార్యకర్తల ఉత్సాహం, ప్రజల సానుకూల స్పందనతో శేఖర్ అభ్యర్థిత్వానికి అనుకూల వాతావరణం స్పష్టంగా ఏర్పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి

**మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి**



**మహేశ్వరం, నవంబర్ 28,(ప్రజా జ్యోతి)**దీక్షా దివస్ ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూచరిత్రలో నిలిచిపోయేది దీక్ష దివాస్ అని అన్నారు.తెలంగాణ సాహిత్య%-%సాంస్కృతిక పునరుజ్జీవనానికి కొత్త ఊపిరి ఇచ్చిన నాయకుడు కెసిఆర్ అని అన్నారు. దశాబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం మెడలు వంచి తెచ్చిన అజేయ శక్తి కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని స్థానిక సంస్కృతి, జానపదం, బతుకమ్మ, బోనాలకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నతుడు కెసిఆర్ అని తెలంగాణ స్వరాష్ట్ర పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసిన దిక్సూచి నాయకత్వం కెసిఆర్ దే అని అన్నారు.

## లంచం ఇవ్వలేదని కక్ష తో ఎవరూ లేని సమయంలో ఇంటిని కూల్చివేశారు..

### - ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భూదేవి హిల్స్ లో నిన్న కుత్బుల్లాపూర్ ఆర్ఐ మాపై కక్ష కట్టి అక్రమంగా తాము కట్టుకొని ఉంటున్న ఇంటిని జెసిబి తో కూల్చివేశాడంటూ ఆందోళన వ్యక్తం చేసిన సీనియర్ విలేఖరి ఓదెలు. మీడియా వాళ్ళం అని ఎంత చెప్పినా ఆర్ఐ వినకుండా ఇంటిని కూల్చివేశారు అని ఆవేదన వ్యక్తం చేసారు. మీడియా వాళ్ళ కే రక్షణ లేనప్పుడు, సామాన్య ప్రజల కు రక్షణ ఎక్కడని, ప్రజలు ఆందోళన చెందుతున్నారు.2018లో 21 లక్షల రూపాయలతో స్థానికంగా అనధికార లేఅవుట్ చేసి విక్రయిస్తున్న బాలకృష్ణ అనే వ్యక్తి వద్ద తాను కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత ఎనిమిది నెలల నుండి ఈ ప్రాంతంలో రెండు గదులు నిర్మించుకొని ఈ మధ్యనే గృహప్రవేశం చేసి ఉంటుండగా నిన్న అనగా గురువారం తము బయటకు వెళ్లిన సమయంలో అక్రమంగా కూల్చివేశారు. మధ్యవర్తి ద్వారా ఆర్ఐ గతంలో 2 లక్షల రూపాయలు అడిగాడు అంటూ ఆరోపించాడు. మాకు ప్లాట్ అమ్మిన బాలకృష్ణను సంప్రదిస్తే ఇది ప్రభుత్వ భూమి కాదు మీరు ఆర్ ఐ పై కేసు పెట్టాలంటూ సలహా ఇచ్చాడు కానీ మేము ఎవరిని సంప్రదించాలో అర్థం కాని పరిస్థితిలో మీడియాను వేడుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు..

## భావన కాలనీలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ జంపన ప్రతాప్ ప్రత్యేక హాజరు



**బోయిన్ పల్లి, నవంబర్ 28.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డు భావన కాలనీలో శంకర్ గురుస్వామి, శివరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పడి పూజ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామిని నిజమైన భక్తి%-%శ్రద్ధలతో ఆరాధిస్తే స్వామివారి కరుణా కటాక్షాలు తప్పకుండా లభిస్తాయని జంపన ప్రతాప్ సందేశమిచ్చారు.కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కన్నె, కత్తి, గంట, గదా, శ్రీకాంత్, రాము, శ్రీను, అలాగే స్థానికులు దుర్గయ్య, అజిత్, కొమరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్థంతి

### ఇంటి ఇంటిలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా, ఎల్.బి.నగర్ చౌరస్తాలోని పూలే విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసామాజిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన పూలే గారు అణగారిన వర్గాల విద్యా సాధనకు విశేష కృషి చేశారు. అలాగే సమసమాజ నిర్మాణానికి మార్గదర్శకుడైన ఆయన జీవితం ప్రతి తరానికి ఆదర్శం. ఆయన ఆశయాల సాధనకు పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ వ్యవస్థాపక అధ్యక్షులు చామకూర రాజు కె.వి గౌడ్ విశ్వనాథుల పుష్పగిరి దుస్సా యాదగిరి నేత బొమ్మ రఘురాం వేముల కొండల గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ విద్యార్థులు రూపొందించిన ఇండోఫ్రెంచ్ వంటక సాంస్కృతిక వేడుక

### - జయేష్ రంజన్ , ఫ్రాన్స్ డిప్యూటీ కాన్సుల్ పాస్కల్ లోరో ముఖ్య అతిథులుగా హాజరు

**శేరిలింగంపల్లి,నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్, ఇండో%-%ఫ్రెంచ్ వంటక మరియు సాంస్కృతిక సాయంత్రం మిస్టికల్ మేలాంజ్ ను నవంబర్ 29న హైటెక్ సిటీ ఫీనిక్స్ అరేనాలో నిర్వహించడానికి సిద్ధమైంది.మూడో సంవత్సరం చదివే 70 మందికి పైగా విద్యార్థులు రూపొందించిన ఈ వార్షిక కులీనరీ షోలో, హోటల్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను ప్రతిబింబించే 40 పైగా రుచికర వంటకాలను 400 మందికి పైగా అతిథులకువిఐపి లు,తల్లిదండ్రులు ఇతరులకుఅందించనున్నారు.ఫ్రెంచ్ గాస్ట్రోనమీ భారతీయ వంటక కళల అపూర్వ సమ్మేళనాన్ని ప్రధానంగా ముందుకు తెచ్చే ఈ కార్యక్రమం,అతిథ్య మరియు సాంస్కృతిక రంగాల ప్రముఖులను ఒక వేదికపైకి తీసుకురానుంది.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. హైదరాబాద్ అంతటా ఉన్న సీనియర్ హోటిలియర్లు, అతిథ్య రంగ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు కూడా పాల్గొననున్నారు.ఈ వేడుకకు వేదిక భాగస్వామ్యం అందించిన ఫీనిక్స్ గ్రూప్ హైదరాబాదు చైర్మన్ ఎమిరిటస్ సురేష్ చుక్కపల్లి కి ఐ ఐ హెచ్ ఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇందో%-%ఫ్రెంచ్ అనుసంధానానికి మరింత మెరుగులు దిద్దుతూ, ఫ్రాన్స్ డిప్యూటీ కాన్సుల్ %ు% హెడ్ ఆఫ్ బ్యూరో డే ఫ్రాన్స్ శ్రీ పాస్కల్ లోరో కూడా కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఐ ఐ హెచ్ ఎం హోటల్ స్కూల్ చైర్మన్, అతిథ్య రంగంలో అనుభవజ్ఞుడైన డా. సుబోర్నో బోస్ "హాస్పిటాలిటీ అనేది కేవలం ఒక పరిశ్రమ కాదుబీ అది మానవ సంబంధాల వేడుక. నైపుణ్యం, దయ, ప్రపంచ దృష్టితో ముందుకు నడిపే ప్రొఫెషనల్‌లను తీర్చిదిద్దడమే ఐఐ హెచ్ ఎం లక్ష్యం. విద్యలో ఉత్తమత అనేది మాకు ఒక రోజువారీ నియమం.అన్నారు.సాయంత్రం కోసం విద్యార్థి చెఫ్‌లు రూపొందించిన ప్రత్యేక ఇండో%-%ఫ్రెంచ్ మెనూలో బ్రోషెట్స్ డ్యూ చెఫ్ అనే ఇండో%-%ఫ్రెంచ్ స్టైల్ గ్రిల్డ్ స్క్యూయర్లు, తాజా పాస్తాతో లైవ్ పాస్తా స్టేషన్, చికెన్ టిక్కా వోలో%-%వాంట్స్, ఆబెర్జిన్ పార్మెసాన్ ఓ ఫోర్ వంటి భారతీయ యూరోపియన్ రుచుల సమ్మిళితం అతిథులకు అందించబడుతుంది. ఈ విందు, సాంస్కృతిక మార్పిడి ప్రముఖుల పాల్గొనడం కలిసి మిస్టికల్ మేలాంజ్" ను ఈ సీజన్‌లో హైదరాబాద్‌లో అత్యంత ప్రత్యేకమైన కులీనరీ ఈవెంట్‌గా నిలబెడతాయి.

# స్థానిక ఎన్నికలపై మండల స్థాయి బిఆర్ఎస్ సన్నాహక సమావేశం



- ఐక్యంగా ఉంటేనే స్థానిక ఎన్నికల్లో గెలుపు తథ్యం
- కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తిసుకెల్లాలీ
- కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను తుంగలో తొక్కిన రేవంత్ ప్రభుత్వం
- బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులు సమిదాలై గ్రామ అభివృద్ధి కోసం కంకణ బద్దులు కావాలి
- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటీసి ఉప్పల వేంకటేశ్



**తలకొండపల్లి నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో బిఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని అ దిశగా స్థానిక ఎన్నికలలో పార్టీ నాయకత్వం బలపరిచిన అభ్యర్థి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటీసీ ఉప్పల వేంకటేశ్‌లు పిలుపునిచ్చారు.శుక్రవారం మండలంలోని ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అధ్వర్యంలో మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి సర్పంచ్ అభ్యర్థుల పేర్లను సేకరించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్,మాజీ ఎంపీపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ లు హాజరయ్యారు.అనంతరం నాయకులను,కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...సర్పంచ్ ఎన్నికలలో తలకొండపల్లి గడ్డమీద గులాబీ జండా ఎగరవేయాలని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సూచించిన అభ్యర్థికి టికెట్ కేటాయింపు ఉంటుందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీలో కష్టపడుతున్న ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించే దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు.అవకాశం రాని వారికి రాబోయే కాలంలో మంచి గుర్తింపు ఇచ్చి వారిని గౌరవించుకుంటామని తెలిపారు.సర్పంచ్ అభ్యర్థులు కాంగ్రెస్ మోసపూరిత హామీలను కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు వివరించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టాడాని ప్రయత్నం చేస్తుందని దానికి ఎవ్వరూ కూడా అదైర్యపడోద్దని కొనియాడారు.అన్ని గ్రామాల్లోకి వచ్చి ప్రచారం చేస్తామని సర్పంచ్ అభ్యర్థులకు నాయకులు హామీ ఇచ్చారు.సర్పంచ్ అభ్యర్థులు గ్రామ అభివృద్ధి కోసం గ్రామానికి సేవ చేయాలనే సంకల్పం తో ఉన్న వారే ప్రజల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురుం శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటీసి పద్మ నరసింహ,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,,తలకొండపల్లి జేఏసి అధ్యక్షుడు గుజ్జరి రాఘవేంసర్,జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ముజబూర్ రెహమాన్,మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య ,సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడ్డి,నూఖం శేఖర్,కటికెల శేఖర్ యాదవ్,అయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసిలు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని చెత్త కుప్పలో పడేయడంపై కాంగ్రెస్ ఆగ్రహం

## - తిరిగి ప్రతిష్ఠించాలని డిమాండ్





**బోయిన్ పల్లి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):**ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట్ వార్డు కార్యాలయ ఆవరణలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మోడల్ మార్కెట్ నిర్మాణం పేరిట అధికారులు తొలగించినప్పటికీ, ఇప్పటివరకు తిరిగి ప్రతిష్ఠించకపోవడంపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మోడల్ మార్కెట్ ఆవరణలో చెత్త కుప్ప పక్కన నిర్లక్ష్యంగా పడేసిన స్థితిలో ఉన్న విగ్రహాన్ని సందర్శించిన కాంగ్రెస్ కూకట్పల్లి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు అమ్జద్ అలీ, నాయకుడు అస్లాం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశానికి ప్రధానిగా సేవ చేసిన మహానేత విగ్రహాన్ని ఈ విధంగా నిర్లక్ష్యానికి గురిచేయడం అర్థించని వ్యవహారం అని ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మార్కెట్ నిర్మాణం కోసం విగ్రహాన్ని తొలగించినా, తర్వాత తిరిగి ప్రతిష్ఠించాల్సింది. మార్కెట్‌ను అట్టహాసంగా ప్రారంభించిన నాయకులు, అధికారులు విగ్రహాన్ని చెత్త కుప్పలో పడేసి పూర్తిగా మర్చిపోవడం ఎంతవరకు సమంజసం? అంటూ ప్రశ్నించారు. ఇంతకుముందు విగ్రహ పునఃప్రతిష్ఠపై స్థానిక ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు సంప్రదించగా సానుకూల హామీ ఇచ్చినా, ఇప్పటివరకు అమలు చేయకపోవడం విచారకరమని పేర్కొన్నారు. దేశ నాయకుడి విగ్రహం ఇలా చెత్తలో పడేయబడటం మనసును బాధపరుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. దీనిపై అధికారుల దృష్టిని సీరియస్‌గా తీసుకువెళ్లి, రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేసేలా కృషి చేస్తాం అని అమ్జద్ అలీ, అస్లాం వెల్లడించారు.

# సినిమా థియేటర్ల దోపిడీని అరికట్టాలి

- ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ సంతకాల సేకరణ
- పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రవికుమార్
- గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బిఎస్ కృష్ణ కొల్లూరు భీమేష్




**మహేశ్వరం, నవంబర్ 28,(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో సినిమా థియేటర్లలో దోపిడీ పెరిగిపోయింది అని దీనిని నియంత్రించాలని ప్రోగ్రెసి యూత్ నాయకులు (పి వై ఎల్) నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సంధ్యా థియేటర్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రవికుమార్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బిఎస్ కృష్ణ, కొల్లూరు భీమేష్ మాట్లాడుతూ ప్రేక్షకులను సినిమా థియేటర్ల యజమానులు దోపిడీకి గురి చేస్తున్నారని, కొత్త సినిమా విడుదలైన రోజున బెనిఫిట్ షోలు వేస్తూ ఒక్క టికెట్ను వెయ్యి నుండి 3000 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది చేతులలో ఎక్కువ థియేటర్లు ఉండడంతో గుత్తాధిపత్యం చలాయిస్తున్నారని విమర్శించారు. బెనిఫిట్ షోర్లు రద్దు అని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తర్వాత చేతులెత్తేసారని విమర్శించారు. కోసం అభిమాన హీరో సినిమా కోసం సినిమా థియేటర్లోకి వస్తే దానిని ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. థియేటర్లలో తినుబండారాలకు ఉందన్నో వసూలు చేస్తున్నారని బయట నుండి మాత్రం లోపలికి స్నాక్స్ తీసుకొని వెళ్ళనివ్వకుండా వాళ్లే అధిక ధరలకు అమ్ముతున్నారని దీనిని అధికారులు ఎందుకు నియంత్రించడం లేదని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి కానీ దానిని కూడా వదలకుండా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై అధికారులు ప్రభుత్వం స్పందించాలని లేనియెడల యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి వై ఎల్ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి కుంబోజి కిరణ్, ఉపాధ్యక్షులు బంగారు శ్రీనివాస్, నాయకులు అంజి, లింగంపల్లి రాజు, రాంబాబు, నాగయ్య, రాము, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ చంద్రకిరణ్

**తాండూరు నవంబర్ 28 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలంలో ప్రశాంతంగా గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో పోటీ చేసేందుకు ఏర్పాటుచేసిన నామినేషన్ల కేంద్రాలను వికారాబాద్ జిల్లా ట్రైన్ కలెక్టర్ చంద్ర కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని ఏర్పాట్లు కూడ సక్రమంగా నిర్వహించారని తాండూర్ ఎంపీడీవో విశ్వ ప్రసాద్ ఆయన ను అభినందించారు. శుక్రవారం రోజు మండలంలోని గౌతాపూర్ గ్రామ పంచాయతీ నామినేషన్ల కేంద్రంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. 11



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శరణయ్య కుమారుడి వివాహ వేడుకలు శుక్రవారం నగేష్ ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,శివాజీ,నగేష్ తదితరులు ఉన్నారు.

## అక్షరాస్యత నిర్మూలన కోసం నిరంతరం కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే

### జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందరం గారి చంద్రశేఖర్ రెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 28,(ప్రజా జ్యోతి)** బాలాపూర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందరం గారి చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి రెడ్యా నాయక్, మహిళా బాలాపూర్ మండల కార్యదర్శి యాదమ్మ యాదవ్, బాలాపూర్ మండల కౌన్సిల్ సభ్యుడు శీను నాయక్ రైతు సంఘ అధ్యక్షుడు రైతు సంఘ కార్యదర్శి జాతర అంజయ్య బాలాపూర్ మండల గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి శత్రు నాయక్ బాలాపూర్ మండలం శాఖ కార్యదర్శి పిచ్చి రాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాల నిర్మూలనకు అక్షరాస్యత పెంపొందించేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే మరియు వారి సతీమణి సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో అవమానాలు పడి అందరికీ చదువు రావాలన్న తపనతో ఒకానొక రోజులో సావిత్రిబాయి పూలే రోడ్డుపై వెళుృచుండగా కల్లాపు ముఖముపై చల్లి అవమానించినారు అప్పటి రోజుల్లో ఆ మహాతల్లికి ఒకే ఒక చీర అయినా దేశంలో అందరికీ చదువు రావాలి అని ఆలోచనతో ఇంటికి వెళ్లి చీర ఉత్తుకొని ఆరిన తర్వాత కట్టుకొని వచ్చి చదువు చెప్పిన మహా ధైర్యశాలి వీరనారి దేశ భక్తురాలు మహాత్మా బాబురావు పులే గారి జీవిత చరిత్రను నేటి మహిళలు యువకులు పాటించాలని కోరుకుంటూ జోహార్లు మహాత్మా జ్యోతిరావు పూలే జోహార్లు జోహార్లు.

## బెల్కటూర్ సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి అంజమ్మ



**తాండూరు,నవంబర్ 28 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం బెల్కటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి అంజమ్మ తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు శుక్రవారం రోజు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు జరిగే ఎన్నికలలో గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి అంజమ్మతో నామినేషన్ దాఖలు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన నెరిగెని శ్రీనివాస్, నాగరాజు,కుమ్మరి గుండప్ప,పలువురు మహిళలు ఉన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 28 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ మండలం పుల్మద్ది గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ వార్డ్ మెంబర్ బాలమణి, భాగ్యమ్మ, గొల్ల లక్ష్మి, వీరమణి, శ్రీవాణి, శ్రీలత, గొల్ల పాపయ్య, గొల్ల శ్రీనివాస్, ఎర్రోళ్ల బీరయ్య, తూర్పు రవీందర్, జె. గోపాల్, తూర్పు పాపయ్య, జి. మల్లేశం, పీ. శ్రీనివాస్, జి. రాజు, జి. నరేష్ తదితరులు బిఆర్ఎస్ కండువా కప్పుకుని గులాబీ దళంలోకి అడుగుపెట్టారు. వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా చేరిన నాయకులకు ఆయన స్వయంగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని వివరించిన డాక్టర్ ఆనంద్, కొత్తగా చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి పని చేయాలని సూచించారు. ఈ చేరిక కార్యక్రమంలో మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులే విజయం సాధిస్తారు

### -మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### -తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**తాండూరు నవంబర్ 28 ప్రజా జ్యోతి :-** తాండూరు నియోజకవర్గంలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులే అధిక సంఖ్యలో విజయం సాధిస్తారని తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు.శుక్రవారం రోజు తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ భవనంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. సంగెం కలాన్ సర్పంచ్ అభ్యర్థిగా కామిని మీనాక్షి అనిల్, అంబికా లచే నామినేషన్లు దాఖలు చేయించారు. ఈ కార్యక్రవ ూనికి తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ముఖ్య అతిథులుగాహాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో



కాంగ్రెస్ కు తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, రత్నాకర్, సునీల్, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# బాలికలకు ఇబ్బందులు తలెత్తితే షీ టీమ్ ను సంప్రదించండి

### -అన్నివేళలా 100,181 టోల్ ఫ్రీ నెంబర్లతో సహాయం పొందండి

### -షీ టీమ్ ఇన్చార్జి శేఖర్



తాండూరు నవంబర్ 28 ప్రజా జ్యోతి :- బాలికలు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన అన్నివేళలా పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు 100 లేదా 181 నంబర్లను సంప్రదించి తగిన సహాయం పొందవచ్చునని షీ టీమ్ ఇన్చార్జి శేఖర్ సూచించారు. శుక్రవారం రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూర్ డీఎస్పి నర్సింగ్ యాదయ్య సూచనలతో తాండూర్ మండలంలోని జిన్ గూర్తి తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో పాఠశాల ఇంచార్జి భువనేశ్వరి సమక్షంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఇన్చార్జి ఎ ఎస్సై శేఖర్ నేతృత్వంలోని కళాకారుల బృందం బాల్య వివాహాలు, ర్యాగింగ్, డ్రగ్స్ వంటి మరకద్రగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర సమయంలో షీ టీమ్ సహాయం కోసం పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100 కు కానీ 181 నెంబర్ను సంప్రదిస్తే తగిన సహాయం పొందుతారని చెప్పారు. అలాగే సైబర్ క్రైమ్ కు మోసపోతే 1930 నంబర్ ను సంప్రదించడంతోపాటు టీ సేఫ్ యాప్ తో కూడా సహాయం పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం నిషేధించిన ర్యాగింగ్ వ్యవస్థ, డ్రంగ్స్, రోడ్ సేఫ్టీ ,ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే పార్టీ వ్యక్తుల పైన తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. తదితర అంశాల గురించి షీ టీం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు కళాబృందం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

### - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 28( ప్రజా జ్యోతి):** జిల్లాలో జరగనున్న ఎన్నికలను పూర్తిస్థాయి భద్రతా వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పోలీస్ శాఖకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో జూమ్ వేదికగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూడిస్ట్రిక్ట్‌లో మూడు దశల్లో జరిగే ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా సాగాలంటే క్షేత్రస్థాయిలో పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 582 గ్రామాలు, 608 పోలింగ్ లొకేషన్లు, 4956 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరుగనున్న విషయం గుర్తుచేశారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ఉల్లంఘనలు ఏవైనా చోటు చేసుకుంటే వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ హెచ్చరించారు. ఓటర్లను ఆకర్షించేందుకు మద్యం, డబ్బు రవాణా జరిగే అవకాశం ఉన్నందున తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయాలని, ముఖ్యంగా ఎస్ఎస్‌టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగా గుర్తించి అక్కడ అదనపు బలగాలు మోహరించాలని సూచించిన ఎస్పీజిల్లాలో శాంతి భద్రతకు భంగం కలిగించే పాత నేరస్తులు, రౌడీషీటర్లు, ఎలక్షన్ సస్పెక్ట్స్ పై నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు. గన్ లైసెన్స్ కలిగిన వారు తమ ఆయుధాలను వెంటనే డిపాజిట్ చేయాలని ఆమె ఆదేశించారు.ప్రతి పోలీస్ అధికారి తమ స్టేషన్ పరిధిలోని పోలింగ్ లొకేషన్లను ప్రత్యక్షంగా పరిశీలించి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం సృష్టించడం పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డిటిసి డీఎస్పీ శ్రీనివాస్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ సహా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

### - నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 28( ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని వికారాబాద్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. వికారాబాద్ జిల్లా బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నివాసంలో మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ "భారతీ౦ సమాజంలో శోషిత, పీడిత వర్గాల సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా పూలే చూపిన మార్గం ఈ తరం మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు కూడా దిక్సూచి వంటిది" అని పేర్కొన్నారు. సమానత్వ భావనతో సమాజ నిర్మాణం కోసం పూలే చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహాత్మా పూలే ప్రతిమకు నివాళులర్పించారు.

# పరిగి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నా ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి



**పరిగిలో ఏటిసి ఏర్పాటు యువతకు పారిశ్రామిక ఉపాధి అవకాశాలు**

**లక్నాపూర్ ప్రాజెక్టుకు భారీ నిధులు పర్యాటకాభివృద్ధికి మద్దతు**

**తండాలకు బీటీ రోడ్లు, గ్రామాలకు ప్రత్యేక నిధులు సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం**

**పత్రికా సమావేశంలో అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే**

**పరిగి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :**పరిగి ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నానని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలో శు క్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులు వెల్లడించారు.పరిగిలో ఏటిసి నిర్మాణానికి 60 లక్షల మంజూరుటాటా వారి సౌజన్యంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నస్కల్ వద్ద అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటిసి) ఏర్పాటు కోసం 60 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఉద్యోగావకాశాలను కల్పిం చేలా ఇది ఉపయోగపడుతుందని,లగచర్లలో పర్యావరణహిత పారిశ్రామిక వాడ స్థాపన చేస్తున్న తరుణంలో ఇటువంటి ఏటిసి లు ఏర్పడటం వల్ల స్థానిక ులకు మరింత ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని అన్నారు.లక్నాపూర్ ప్రాజెక్టుకు 96 లక్షల మంజూరు %-% పర్యాటక అవకాశాల విస్తరణలక్నాపూర్ ప్రాజెక్టులో పర్యాటకాన్ని పెంపొందించేందుకు ఇప్పటికే ఒక పడవను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో చర్చించి అదనంగా 96 లక్షల రూపాయలు మంజూరు చేయించామని చెప్పారు.ఈ నిధులతో ఫుడ్ కోర్ట్, గెస్ట్ హౌస్, బోటుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. కేవలం 100 రూపాయల టికెట్‌తో బోటు ప్రయాణం అందుబాటులో ఉండి ప్రజలు ఆహ్లాదకరంగా గడపవచ్చని తెలిపారు.తండాలకు బీటి రోడ్లు %-% 10 కోట్ల నిధుల మంజూరు

ఎమ్మెల్యే వివరించిన ప్రకారం మొత్తం 10 కోట్ల విలువైన %దీ% రోడ్లకు అనుమతులు లభించాయి.దోమ మండలం సూర్య నాయక్ %-% రత్నా నాయక్ తండా రోడ్డు కోసం ?1.50 కోట్ల,నన్చర్ల %-% జూలపల్లి రోడ్డు కోసం ?7 కోట్లురాకసుల బండ తండా రోడ్డు కోసం ?1.40 కోట్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు.ఎస్డిఎఫ్ నిధుల కింద ?5 కోట్లు %-% గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులుఎస్డిఎఫ్ నిధుల కింద ?5 కోట్లు మంజూరు చేశామని, ప్రతి గ్రామపంచాయతీకి తన ఎమ్మెల్యే నిధుల ద్వారా మరిన్ని నిధులు కేటాయిస్తున్నానని తెలిపారు.ఏకగ్రీవ సర్పంచ్‌లకు ప్రోత్సాహం: మొత్తం ?20 లక్షలుగ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక జరిగితే, ప్రభుత్వం అందించే ?10 లక్షలతో పాటు తాను ఎమ్మెల్యే నిధుల నుంచి మరో ?10 లక్షలు మంజూరు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులు గ్రామాల్లో గెలిచే అవకాశాలు విస్తారంగా ఉన్నాయని అన్నారు.సంక్షేమ పథకాల వేగవంతమైన అమలుఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ చీరలు వంటి పథకాలు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు.అవసరసౌకర్యాల విస్తరణ %-% రోడ్లు, రైల్వే, సబ్ స్టేషన్లుఅప్పా జంక్షన్%-%మన్నెగూడ రహదారిని అంతర్జాతీయ ప్రమాణాలతో 4 లైన్లుగా నిర్మిస్తామని తెలిపారు.మన్నెగూడ%-%బీజాపూర్ రహదారిని కూడా 4 లైన్లుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.పరిగి నియోజకవర్గంలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో 400 కేవిఏ 33/11 కేవిఏ సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పార్థసారథి పంతులు, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పనికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, ఏయంసి చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ అయూబ్, అశోక్, జగన్, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పిలుపు**



**పరిగి, నవంబర్ 28 (ప్రజాజ్యోతి) :**జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో నేడు జరగనున్న దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మైలురాయి అయిన ఈ రోజు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకునే సందర్భమని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావానికి బాటలు వేసిన ఆ దీక్షా దినాన్ని ప్రతీ సంవత్సరం ఉత్సాహంగా నిర్వహించడం పార్టీలో ప్రతి నాయకుడి బాధ్యత అని అన్నారు. నేడు జరగబోయే వికారాబాద్ దీక్షా దివాస్ కార్యక్రమానికి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, నాయకులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపిపిలు, యువ నాయకులు, గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు అందరూ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు.

# మాజీ ఉప సర్పంచ్ గా తమ్ముడు.వార్డు మెంబర్ గా అన్న.

- అన్నదమ్ములకు దక్కేనా సర్పంచ్ పదవి.
- ధారూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పించాలి.
- గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తాం.
- ఉప సర్పంచ్ గా వార్డ్ మెంబర్ గా పని చేసిన అనుభవం అన్నదమ్ములది.
- గ్రామ సీనియర్ నాయకులు యూనిస్ ఇబ్రహీం.దావుద్.





**ధారూర్ నవంబర్ 28(ప్రజా జ్యోతి)**స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ధారూర్ మండల కేంద్రంలో సర్పంచ్ స్థానాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.గత పర్యా యాలుగా బిసి రిజర్వేషన్ రాకపోవడంతో నాయకులు పోటీ చేస్తామన్న అవకా శం లేక ప్రస్తుత రిజర్వేషన్ బిసి మహిళ రావడంతో ఒక్కసారిగా నాయకులు సర్పంచ్ స్థానాన్ని దక్కించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. మం డల కేంద్రంలో బీసీ, మైనార్టీలకు చెందిన ఓట్లు అధిక మొత్తం లో ఉండడంతో బీసీ స్థానాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ బిఆర్ఎస్.బిజెపి పార్టీలో నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే నాయకులు వార్డు స్థాయిలో ఓటర్లను ఆకర్ి ంచే పనిలో పడ్డారు.ఈ అన్నదమ్ములు గతంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ గెలుపు కు తన వంతు సహాయ సహకారాలు చేశారు.గ్రామ ప్రజలు సర్పంచ్ గా అవకాశం కల్పించాలని వారు కోరారు.గతంలో ఉప సర్పంచ్ గా తమ్ముడ ు.వార్డ్ మెంబర్ గా అన్న ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసామని వారు అన్నారు.ప్రజలు అవకాశం కల్పిస్తే మండల కేంద్రాన్ని జిల్లా లో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నదమ్ములు అంటున్నారు.

# కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్:

**అడ్వైజర్లుగా తాండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసంత , చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎం , రమేష్ బాబు**



**కొడంగల్ నవంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కోడంగల్ లో నేడు 2022-23 మరియు 2023-24 విద్యా సంవత్సరాలకు గాను అకాడమిక్ ఆడిట్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ అడ్వైజర్లుగా తాండూర్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వసంత కుమారి మరియు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డా. యం.రమేష్ బాబు హాజరైనారు. ఈ సందర్బంగా డా. వసంత కుమారి కళాశాలలో గల వసతులు, పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ అకడమిక్ ఆడిట్ విద్యా సంస్థల్లోని నాణ్యతను, ప్రమాణాలను సమగ్రంగా మూల్యాంకనం చేయడానికి ఉపయోగ పడుతుందని, దీని వల్ల బోధనా పద్ధతులు, పాఠ్యప్రణాళిక అమలు, పరిశోధన, పరిపాలన పనులు, సహపాఠ్య కార్యక్రమాలు వంటి వాటి పనితీరును అంచనా వేయడానికి, తగు సూచనలు ఇవ్వడానికి ఎంతగానో తోడ్పడుతుందని తద్వారా సంస్థాగత వృద్ధికి, విద్యార్థుల అభ్యసనను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అకాడమిక్ ఆడిట్ వల్ల కళాశాలకు ఎంతో మేలు జరుగుతుందని, తమ లోటు పాట్లను తెలుసుకోవడం ద్వారా ప్రమాణాల పెంపునకు ఎంతగానో తోడ్పడుతుందని, అడ్వైజర్స్ సూచనలను పాటించి కళాశాల అభ్యున్నతికి మరింతగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, అకాడమిక్ కోఆర్డినేటర్ టి. రాంబాబు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

